
ప్రజాశక్తి

శనివారం 4 మే 2024 8 పేజీలు



తిరుపతి



చిత్తూరు

విధిలేకనే 'వీడి'పోతున్నాం

అధిష్టానానికి చెప్పినా ఫలితం లేదు
శ్రీశైలం ట్రస్టుబోర్డు ఛైర్మన్ చక్రపాణిరెడ్డి
రోజాపై జడ్‌పిటిసి, ఎంపిటిసిలు ఫైర్



రాజీనామా లేఖలు చూపుతున్న నగిరి వైసీపీ నాయకులు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటినుండి నేటి వరకు పార్టీ ఎదుగుదలకు కష్టపడ్డామని, సీఎం జగన్మోహన్ రెడ్డి మమ్మల్ని గుర్తించినా నగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆర్కే రోజా మాత్రం తమను అణిచి వేయడానికి ప్రయత్నించడంతో విధిలేని పరిస్థితుల్లో పార్టీని వీడుతున్నామని శ్రీశైలం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి జడ్పిటిసి, ఎంపిటీసీలు, సర్పంచులు రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించి, అనుచరులతో సమావేశం అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామన్నారు. 2014, 2019 ఎన్నికల్లో రోజా కోసం కష్టపడిన తాము, ఆపై ఆమె ప్రవర్తనతో విసుగుచెంది ప్రశ్నించడంతోనే తమపై అణిచివేత ధోరణి ప్రదర్శించిందన్నారు. 'ఐరన్ లెగ్' అని పేరుగాంచిన ఎమ్మెల్యే రోజాను కష్టపడి ఎన్నికల్లో పనిచేసి గెలిపించి గోల్డెన్ లెగ్ చేసింది తామేనని, ఈరోజు రోజా తన కుటుంబ సభ్యులను వెంటబెట్టుకొని నగిరి నియోజకవర్గంలో దోచుకుంటున్నారన్నారు. ఓట్ల కోసం ప్రజల వద్దకు వెళితే వారి ప్రశ్నలు తట్టుకోలేక, నమ్ముకున్న వారిని ఒప్పించలేక పార్టీకి రాజీనామా చేస్తున్నామన్నారు. జడ్పిటిసి మురళీధర్ రెడ్డి, ఎంపిటిసి లక్ష్మీపతి రాజు మాట్లాడుతూ వడమాల పేట మండలంలో రెండువేల ఎకరాల డీకేటి భూమి ఉందని, ఏపీఐఐసీ ఛైర్మన్గా రోజా ఏ కంపెనీ తీసుకురాక పోగా ఆ భూములను టిటిడికి ధారాదత్తం చేసిందన్నారు. 12 ఎకరాల భూదానం, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల్లో, పోస్టింగుల్లో ఇలా అన్నింటిలో కోట్ల రూపాయల కమిషన్లను రోజా తీసుకుందన్నారు. ఈ ఆరోపణలపై కాణిపాకంలో ప్రమాణానికి రోజా రావాలని సవాల్ విసిరారు. నగిరి నియోజకవర్గం బాగుపడాలంటే రోజాను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆదివారం అనుచరులతో పెద్ద ఎత్తున కార్యచరణ సమావేశం నిర్వహించి తెలుగుదేశం పార్టీలో చేరికలకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రెడ్డివారి భాస్కర్ రెడ్డి, విజయ, సర్పంచులు జయమ్మ, సంపూర్ణ, జయచంద్రారెడ్డి, మనోహర్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, సరోజమ్మ, ప్రసాద్ నాయుడు, నాగభూషణం రాజు, మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

5,6 తేదీల్లో..

పోస్టల్ బ్యాలెట్



సద్వినియోగం చేసుకోండి : ప్రవీణ్‌కుమార్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జిల్లా వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి, అత్యవసర శాఖలో పనిచేసే ఉద్యోగులకు, అత్యవసర సర్వీసుల శాఖలు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు ఎవరైతే నిర్ణీత దరఖాస్తులు గడువులోపు ఫారం 12, 12డి సమర్పించిన వారు ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని 5, 6 తేదీల్లో వినియోగించు కోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఏ నియోజక వర్గంలో అయితే ఓటు ఉంటుందో ఆ నియోజక వర్గం ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలని పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో ఎలెక్షన్ విధులు నిర్వహిస్తూ పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఇతర జిల్లాల ఓటర్లు ఎస్.వి.యు. క్యాంపస్ హై స్కూల్, తిరుపతి నందు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించు కోవచ్చునని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేవారు విధిగా ఎపిక్ ఐడి కార్డు, ఆధార్‌కార్డు, ఎన్నికల విధులకు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను తీసుకెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.

నియోజకవర్గాల వారీగా..

గూడూరు (ఎస్సీ)	జడ్‌పి బాయ్స్ హైస్కూల్, గూడూరు
సూళ్లూరుపేట (ఎస్సీ)	విఎస్‌ఎస్‌సి గవర్నమెంట్ డిగ్రీ కాలేజి, సూళ్లూరుపేట
వెంకటగిరి	విశ్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజి, వెంకటగిరి
చంద్రగిరి	శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ హ్యూమానిటీస్ బ్లాక్1
తిరుపతి	ఎస్వీ ఆర్ట్స్ కాలేజి, తిరుపతి
శ్రీకాళహస్తి	స్కిట్ కాలేజీ, శ్రీకాళహస్తి
సత్యవేడు (ఎస్సీ)	ఎంపిడిఒ ఆఫీసు, సత్యవేడు



ద్రావిడ వర్సిటీకి ఐఎస్ఓ సర్టిఫికేషన్

ప్రజాశక్తి - కుప్పం

కుప్పం ద్రావిడ విశ్వ విద్యాలయానికి మొట్టమొదటిసారిగా ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఫెడరేషన్ నుండి ఐఎస్ఓ సర్టిఫికేషన్ పొందినట్లు వర్సిటీ ఉపకులపతి ఆచార్య కొలకలూరి మధు జ్యోతి తెలిపారు. ఐఎస్ఓ సర్టిఫికేషన్ ప్రక్రియలో విద్య నాణ్యత బోధనా, బోధనేతర సిబ్బంది మౌలిక సదుపాయాలు నమోదు, గ్రాడ్యుయేషన్ రేట్లతో సహా విశ్వవిద్యాలయంలోని వివిధ అంశాల సమగ్ర ఆడిట్ ఉంటుందన్నారు. వర్సిటీకి న్యాక్ అక్రిడిటేషన్ సాధించడంలో ఐఎస్ఓ సర్టిఫికేషన్ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. వర్సిటీకి రెండవసారి న్యాక్ అక్రిడిటేషన్ దరఖాస్తుకు కొన్ని వారాలు గడువు మాత్రమే ఉందని, ఐఎస్ఓ సర్టిఫికేషన్ గ్రేడ్‌ను మెరుగుపరచడంలో వర్సిటీకి సహాయం చేస్తుందని అన్నారు. ఈ ధ్రువీకరణ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, న్యాక్ అక్రిడిటేషన్ కోసం సమర్పించబడిన డేటాకు విశ్వసనీయతను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఏకే వేణుగోపాల్ రెడ్డి, వర్సిటీ ఐక్యూఏసీ డైరెక్టర్ ఆచార్య కే.శ్యామల పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



ప్రజాశక్తి -రామచంద్రపురం

మండలంలోని తాటిమాకుల కండ్రిగ గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై రైతు మహేష్ బాబు (49) మతి చెందాడు. శుక్రవారం మహేష్ బాబు తమ పొలం వద్ద బోరు మోటర్ మరమ్మతు కావడంతో బోర్‌లో నుంచి ఇనుప పైపులు బయటకు తీస్తున్న సందర్భంగా చేతిలోని ఇనుప పైపు బరువుకు వాలి విద్యుత్ తీగపై పడింది. దీంతో విద్యుత్ షాక్‌కు గురై మహేష్ బాబు కిందపడిపోయాడు. బోరు వద్ద మెకానిక్ కూలీలు మహేష్ బాబును విద్యుత్తు లైన్ నుండి దూరంగా తీసుకుని వచ్చి నీళ్లు పోసి గుండెను తట్టి ప్రథమ చికిత్స నిమిత్తం కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆస్పత్రికి తీసుకెళ్లమని సూచించారు. 108 వాహనం రాకపోవడంతో ప్రైవేటు వాహనంలో తిరుపతికి తీసుకెళ్లారు. రుయా హాస్పిటల్ లో వైద్యులు పరిశీలించి వైద్య పరీక్షలు చేస్తుండగా మతి చెందాడు. మహేష్ బాబు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

8న భారత ప్రధాని రేణిగుంటకు రాక



ప్రజాశక్తి -తిరుపతి టౌన్

భారత ప్రధాని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సంబంధిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వర్చువల్ విధానంలో శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్పి కష్ణ కాంత్ పటేల్ పాల్గొని వివరిస్తూ భారత ప్రధాని పర్యటనకు మార్గదర్శకాల మేరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భారత ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు చేపట్టాలని, ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ తిరుపతి విమానాశ్రయానికి భారత ప్రధాని మే8 న మధ్యాహ్నం చేరుకుని రాజంపేట పబ్లిక్ మీటింగ్ కొరకు హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్లి పాల్గొని తిరిగి సాయంత్రం తిరుపతి విమానాశ్రయం చేరుకుని విజయవాడకి బయల్దేరి వెళతారని, అన్ని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.



కొండపై వడగళ్ల వాన

శ్రీవారి భక్తులకు ఉపశమనం
మాడావీధుల్లో నీటి ప్రవాహం

ప్రజాశక్తి -తిరుమల

వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగేలా తిరుమలలో భారీ వర్షం కురిసింది. దాదాపు 42 డిగ్రీలు ఉన్న ఉష్ణోగ్రతలు వరుణుని రాకతో 20 డిగ్రీలకు తగ్గుముఖం పట్టింది. తిరుమలలో వాతావరణం చల్లబడగా ఉదయం నుంచి తన ప్రభావాన్ని చూసిన సూర్యుడు శుక్రవారం మధ్యాహ్నం వేళకు వేడి నుంచి భారీ

2లో

చెక్ పోస్టుల్లో తాగునీటికీ కరువే

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను తనిఖీ చేయడానికి ఏర్పాటుచేసిన తనిఖీ కేంద్రాల్లో కనీస వసతులు లేక సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. వెంకటగిరి పట్టణ శివారు ప్రాంతాల్లో రహదారులపై ఏర్పాటుచేసిన తనిఖీ కేంద్రాల్లో తాగునీరు, భోజనాలు లేక అవస్థలు పడుతున్నామని సంబంధిత సిబ్బంది 'ప్రజాశక్తి'కి తెలిపారు. సిబ్బంది మూడు షిఫ్టుల్లో పనిచేస్తూ నిత్యం వస్తున్న వాహనాలను పరిశీలన చేస్తూ ఉండాల్సిన అధికారులు, కెమెరామెన్‌లకు కనీసం తాగునీరు లేక సతమతమవుతున్నారు. మండుటెండల్లో తనిఖీ చేస్తున్న సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉంది.

(మొదటి పేజీ తరువాయి)

కొండపై వడగళ్ల వాన

ఈదురు గాలులతో కూడిన వర్షంతో ఉపశమనం కలిగింది. వేసవి కాలంలో కురిసే వర్షం కావడంతో వడగండ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. భక్తులు కొద్దిపాటి ఇబ్బందులకు గురి అయిన వేసవిలో ప్రకృతి ఇస్తున్న చల్లదనాన్ని ఆస్వాదించారు. తిరుమలలో రోడ్లు అన్ని వర్షపు నీటితో నిండి పోయాయి. భారీగా కురిసిన వర్షానికి నాలుగు మాఢ వీధులు జలమయం కాగా స్వామి వారి దర్శనానికి వెళ్లిన భక్తులు, స్వామి వారి దర్శనం అనంతరం బయటకు వచ్చిన భక్తులు వర్షానికి తడిచి ముద్ద అయ్యారు. స్వామి వారి దర్శనం తరువాత వెలుపలకు వచ్చిన భక్తులు తమ వసతి గృహాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అకాల వర్షంతో తిరుమలలో వాతావరణం మరింత చల్లగా ఆహ్లాదకరంగా ఉండడంతో భక్తులు చల్లదనాన్ని ఎంజాయ్ చేసారు.గురు, శుక్రవారాల్లో వర్షం పడడంతో భక్తుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.

వెంకటగిరిలో కూలిన పశువుల కొట్టాలు

వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని పారువోలు గ్రామంలో శుక్రవారం వచ్చిన గాలివానకు రెండు రేకుల ఇళ్లు కులాయి. మధ్యాహ్నం మూడు గంటలకు అనూహ్యంగా వచ్చిన గాలివానకు మంగళ పూరి రమణయ్య, వేలూరు పెద్ద ఈశ్వరరెడ్డి పశువుల రేకుల కొట్టాలు పడిపోయాయి. 15 రేకులు గాలికి ఎగిరి దూరంగా పడడంతో ప్రమాదం తప్పింది. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని స్థానికులు తెలిపారు. ఈ గాలి వానలో పెద్ద పెద్ద వడగళ్లు పడ్డాయి. అధిక వేగంతో గాలి వీచడం వలన విద్యుత్ అధికారులు కరెంటు సరఫరా నిలిపివేయడంతో ఎలాంటి ప్రమాదం లేదని గ్రామస్తులు తెలియజేశారు.

'ఉదయన'తో మహిళా వర్సిటీ ఎంఓయు

ప్రజాశక్తి - క్యాంపస్

ఇండోనేషియాలోని బాలిలోని ఉదయన విశ్వవిద్యాలయాన్ని ఉపకులపతి ప్రొఫెసర్ డి.భారతి 2024, ఏప్రిల్ 29న సందర్శించి, రెండు విశ్వవిద్యాలయాల మధ్య విద్యా, పరిశోధన సహకారం కోసం అవగాహన ఒప్పందాన్ని ఖరారు చేశారు.



ఉదయన విశ్వవిద్యాలయం 1962 లో స్థాపించబడిన ప్రభుత్వ విశ్వవిద్యాలయం. ఈ చర్చల్లో గౌరవ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఇ.ఎన్గాకన్ పుతు గెడే సుర్దానా, ఉపకులపతులు, డీన్లు పాల్గొన్నారు. ఈ ఎమ్‌ఒయు ఉదయన విశ్వవిద్యాలయంతో విద్యార్థి, అధ్యాపకుల మార్పిడి, పరిశోధన సహకారం, సంయుక్త ప్రచురణలు, అంతర్జాతీయ సదస్సులకు ఈ అవగాహన ఒప్పందం దోహదపడుతుంది, సులభతరం చేస్తుంది. ఈ కార్యక్రమంలో డీన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రొఫెసర్ పి. విజయలక్ష్మి, ప్రొఫెసర్ జోత్స్న పాల్గొన్నారు.

రీపోల్‌కు తావివ్వొద్దు : నితీష్ వ్యాస్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రీపోల్‌కు తావివ్వకుండా, పారదర్శకంగా నిష్పాక్షికంగా ఎన్నికల విధులు నిర్వహించాలని భారత ఎన్నికల కమిషన్, సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ అన్నారు. నాలుగో దశలో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల జిల్లా ఎన్నికల అధికారులు, పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్ష నిర్వహించారు. తిరుపతి కలెక్టరేట్‌నుంచి పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ఉజ్వల్‌కుమార్ ఘోష్, పోలీసు అబ్జర్వర్ అరవింద్ సాల్వే, తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ప్రదీప్‌కుమార్, అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు విజి శేషాద్రి, మీను ఓలా హాజరయ్యారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కీలకమని, ఈవిఎం వాడకంపై పూర్తి అవగాహన ఉండాలని, హ్యాండ్‌బుక్‌లో స్పష్టంగా ఉన్న విధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో లోపం ద్వారా రీపోల్‌కు అవకాశం ఉండరాదని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ జాగ్రత్తగా స్ట్రాంగ్ రూం నందు భద్ర పరచాలని, వీడియోగ్రఫీ ఉండాలని, ఎన్నికల సామాగ్రి పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్, పోల్ అయ్యాక రిసెప్షన్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు, అంతర్ జిల్లాల చెక్ పోస్టులు ఏర్పాటు ఉన్నాయన్నారు. జిల్లాలో సుమారు రూ. 20 కోట్ల వరకు సీజర్ చేశారని, జిల్లా యంత్రాంగం అన్ని సంసిద్ధంగా ఏర్పాట్లు చేశారు అని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ వివరిస్తూ రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం నిర్వహించి తదుపరి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు బిఎల్వోల ద్వారా సంబంధిత ఓటరుకు పంపిణీ చేస్తున్నామన్నారు. గత సార్వత్రిక ఎన్నికలు 2019 లో రీపోల్ జరిగిన చరిత్ర ఉందని, చంద్రగిరి, తిరుపతి రెండు సెన్సిటివ్ అసెంబ్లీ నియోజకవర్గాలని, వాటిలో కేంద్ర బలగాలతో పాటు రాష్ట్ర బలగాలు, శత శాతం వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ నియామకం అవసరం మేరకు వీడియోగ్రఫీ చేపడుతున్నామని తెలిపారు. తిరుపతి ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ మాట్లాడుతూ చంద్రగిరి, తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గాలు సెన్సిటివ్ అని, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని, ఫ్లాగ్ మార్చ్ 840 పైగా నిర్వహించామని తెలిపారు.

సమస్యాత్మక తిరుపతి, చంద్రగిరిలో వెబ్‌కాస్టింగ్



తిరుపతిలో అదితిసింగ్ దిశానిర్దేశం

టిటిడి అందిస్తున్న సేవలు భేష్

ప్రజాశక్తి - తిరుమల



టిటిడి అందిస్తున్న దర్శనం, వసతి, అన్నప్రసాదాలు, ఇతర సౌకర్యాలు బాగున్నాయని భక్తులు పేర్కొన్నారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని మీటింగ్ హాలులో శుక్రవారం 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం జరిగింది. పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానమిచ్చారు. 12 మంది భక్తులు ఈవోకు ఫోన్ చేశారు. నంద్యాల, హైదరాబాద్, వనపర్తి నుంచి భక్తులు మాట్లాడుతూ శ్రీవారి సేవ కోట ఆన్‌లైన్‌లో విడుదలైన వెంటనే అన్ని తేదీలు బ్లాక్ అవుతున్నాయని, బఫరింగ్ అవుతోందని, తద్వారా తమలాంటి వారికి ఎక్కడో పారదర్శకత లోపించిందేమో అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఈవో సమాధానమిస్తూ శ్రీవారి సేవ ఆన్‌లైన్‌లో అప్లికేషన్ ఎంతో పారదర్శకతతో రూపొందించబడిందని, ఇందులో ఎటువంటి అనుమానాలకు తావులేదన్నారు. దర్శనం బుక్ చేసుకున్నామని, గదులు ఆన్‌లైన్‌లో దొరకడం లేదని హైదరాబాద్ నుంచి సూర్య, మహేష్ ఫిర్యాదు చేయగా గదులు దొరకని భక్తులు తిరుమల సిఆర్ఓ కార్యాలయంలో నమోదు చేసుకుని గదులు పొందవచ్చున్నారు. తిరుపతిలోనూ గదులు పొందే అవకాశం ఉందన్నారు. విశాఖపట్నం అప్పన్న మాట్లాడుతూ తిరుమలలో ప్రైవేట్ హోటళ్లలో అధిక రేట్లు వసూలు చేస్తున్నారన్నారు. చర్యలు తీసుకుంటామని, ఏపి టూరిజం వారికి నాలుగు హోటళ్లను తక్కువ అద్దెకు ఇచ్చామని ఈవో సమాధానమిచ్చారు.

ఏప్రిల్‌లో శ్రీవారి ఆదాయం రూ.101.63 కోట్లు

తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోందని, అందుకు తగ్గట్టు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తోందని ఈవో ఏవి.ధర్మారెడ్డి పునరుద్ఘాటించారు. డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో 20.17 లక్షల మంది శ్రీవారిని దర్శించుకున్నారన్నారు. 101.63 కోట్లు హుండీ ఆదాయం కానుకల రూపంలో వచ్చిందన్నారు. 94.22 లక్షల లడ్డూలు విక్రయించారు. 39.73 లక్షల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారని, 8.08 లక్షల మంది తలనీలాలు సమర్పించారని పేర్కొన్నారు.

ఇంటివద్దే పెన్షన్ పంపిణీ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రాష్ట్రంలో వద్దులకు పెన్షన్ బ్యాంకు ఖాతాలో వేస్తామని చెప్పి, రకరకాల కారణాలతో ఛార్జీలు వసూలు చేయడం అమానుషమని, మంచంపైన ఉన్న వారికి ఇంటివద్దే పంపిణీ చేస్తామని చెప్పి బ్యాంకుల్లో జమ చేసి, నానా ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వృద్ధుల నుంచి ఎటువంటి బ్యాంకు ఛార్జీలు వసూలు చేయకూడదని, వసూలు చేసిన మొత్తాన్ని లబ్ధిదారులకు తిరిగి ఇవ్వాలని, కదలలేని వారికి ఇంటివద్దే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాపితంగా ఉన్న 65.49 లక్షల మంది ఫించన్ దారులు ఉంటే వారిలో 48.92 లక్షల మందికి బ్యాంకు ఖాతాలున్నాయని ప్రభుత్వఅధికారులు ప్రకటించినప్పటికీ ఫించన్ దారుల ఖాతాలు లావాదేవీలు జరగలేదని, మినిమం బ్యాలెన్స్ లేవని ఇతర కారణాలు చెప్పి 300 నుండి 400 వరకు ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమన్నారు. ముందునుండి ఫించన్ల పంపిణీకి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మొత్తుకున్నా ప్రభుత్వ అలసత్వం కారణంగా పండుటాకులు ఎండవేడి తాళలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బ్యాంకులవద్ద సౌకర్యాలు అరకొరగానే ఉన్నాయన్నారు. బిజెపి, వైసిపి, టిడిపిల రాజకీయ చదరంగంలో పింఛన్‌దారులను బలిచేయడం తగదన్నారు.

మురుగు కాలువలో శిశువు మృతదేహం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మంగళం పరిధిలోని మంగళం క్వార్టర్స్ గ్రామపంచాయతీలో గల కృష్ణవేణి యాదవ్ కాలనీలో శుక్రవారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. మురుగుకాల్వలో శిశువు మృతిచెంది పడి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. తదుపరి చర్యల నిమిత్తం తిరుపతి రుయాసుపత్రికి మృత శిశువును తరలించినట్లు తిరుచానూరు ఎస్ఐ జగన్నాథరెడ్డి తెలిపారు. ఇళ్ల మధ్య మురుగుకాల్వలో వేయడంపై స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

డాక్టర్ చింతామోహన్‌ను గెలిపించండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ గెలుపుకై తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని గిరిపురం, పట్నం వీధి, కోలా వీధి, చింతకాయల వీధి పరిసర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యార్లపల్లి గోపి మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ చింతా మోహన్ తిరుపతి పార్లమెంట్ లోని రుయా హాస్పిటల్, సిమ్స్ హాస్పిటల్, దుగ్గరాజపట్నం ఓడరేవు, ఏడు జాతీయ రహదారులను అభివృద్ధి చేసిన ఘనత చింతామోహన్‌కే దక్కుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పోటుభాస్కర్, భానుప్రకాష్, నాగరాజు, షేక్ జావేద్, శాంతియాదవ్, మునిశోభ పాల్గొన్నారు.

సమాజ సేవకులుగా ఎదగాలి : వీసీ



ప్రజాశక్తి - క్యాంపస్

సాంఘిక శాస్త్రాలు చదివే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా, సమాజ సేవకులుగా ఉన్నత స్థాయిలో రాణిస్తారని ఉపకులపతి ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీనివాస ఆడిటోరియంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం విద్యార్థులు శ్రమతో, నేర్పుతో విద్యాభ్యాసం చేయాలని కోరారు. ఆర్ట్స్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతారన్నారు. పట్టుదలతో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో రాణిస్తారని చెప్పడానికి ఎస్వీయూలో లా చదివిన విద్యార్థులు జిల్లా జడ్జిలుగా నియమించబడ్డారని తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత ఉపకులపతి చొరవతో కళాశాల దినోత్సవ ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. కళాశాల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మన అభిప్రాయంతో పాటు తోటి వారి అభిప్రాయాన్ని అర్థం చేసుకోవాలి అన్నారు. మన ప్రవర్తనను కాలాన్ని బట్టి దిశానిర్దేశం చేసుకుంటూ అభివద్ధి పథంలో పయనించాలని విద్యార్థులను కోరారు. స్నేహం నాలుగు కాలాల పాటు శాశ్వతం కావాలంటే మనం అహంకార రాహిత్యంతో గడపాలని విద్యార్థులను కోరారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలతో కూడిన జ్ఞాపకాలతో విశ్వవిద్యాలయం నుండి వెళ్లాలని కోరారు. డీన్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ఆచార్య మురళీధర్, ఎస్వీయూ పాలకమండలి సభ్యులు ఆచార్య సుమకిరణ్ పాల్గొన్నారు.



'సంఘమిత్ర' లపై కర్రపెత్తనం' అవాస్తవం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తొట్టంబేడు మండలం వెలుగు శాఖలో పనిచేస్తున్న ఎపిఎం, సంఘమిత్రలపై 'ప్రజాశక్తి'లో 'ఆ ఏపిఎం రూటే సపరేట్' అనే కథనం మే ఒకటో తేదీ ప్రచురితమయ్యింది. అయితే ఏపిఎంకు తాము ఎటువంటి సహకారం అందించడం లేదని, ఎపిఎం కర్రపెత్తనం అనేది పూర్తిగా అవాస్తవమని సంఘమిత్రలు పేర్కొన్నారు. తమ ద్వారా ఎలాంటి నిధులూ దుర్వినియోగం కావడం లేదని 'ప్రజాశక్తి'కి తెలిపారు.

విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు

- వాహనదారుల ఇక్కట్లు- స్పందించని విద్యుత్ అధికారులు



ప్రజాశక్తి - రామచంద్రాపురం: మండలంలోని అనుపల్లిలో ఈదురు గాలులకు ఆర్అండ్ బి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు వీచిన ఈదురు గాలులకు కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడ్డాయి. ఈ మేరకు గ్రామస్తులు చంద్రగిరి విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. విద్యుత్ శాఖ అధికారులు 24 గంటలు అవుతున్నా కొమ్మలను తొలగించడానికి ఎలాంటి చర్యలూ చేపట్ట లేదు. ఆ ఆర్అండ్‌బి రోడ్‌లో పదుల సంఖ్యలో వాహనాలు నిత్యం రద్దీగా తిరు గుతూ ఉంటాయి. కొమ్మ బరువుకు విద్యు త్ స్తంభం వాలిపోయింది. విద్యుత్ తీగలు కింద పడితే పెను ప్రమాదం సంభవించే అవకాశం వుంది. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మలు తొలగించా లని, వాహన చోదకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

ఈత కోసం వెళ్లి బాలుడు మృతి



జగదీష్ మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: ఈత కోసం వెళ్లిన బాలుడు ప్రమా ద వశాత్తు బావిలోనే మునిగి మృతి చెందిన సంఘటన శు క్రవారం చౌడేపల్లి మండలం లోచోటు చేసుకుంది. పుంగ నూ రు అగ్నిమాపక కేంద్ర అధికారి సుబ్బరాజు కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా మదనపల్లి పరిధిలోని బసిని కొండకు చెందిన జగదీష్ (16) మండలంలోని కాటిపేరికి వేసవి సెలవుల నిమిత్తం వెళ్లాడు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో స్నేహి తులతో కలిసి గ్రామానికి సమీపంలోని ఓ వ్యవసాయ బావిలోకి వెళ్లాడు. ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు నీళ్లలో మునిగి పోయాడు. అందరూ ఎంత గాలించినా కనిపించక పోవడం తో పుంగనూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన రెస్క్యూ టీం తరలి వచ్చి బావిలో గాలించారు. చివరకు జగదీష్ మృతదేహం కనిపిం చింది. బంధువుల ఇంటికి వెళ్లి మృతదేహమై కనిపించిన జగదీష్‌ను చూసి కుటుంబీకులు బోరున విలపించారు.

ఐతేపల్లిలో చోరీ

భయాందోళనలో ప్రజలు



ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి మండలం ఐతేపల్లిలో దొంగల బీభత్సంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. వారం క్రితం ఏటీఎం లో నగదు చోరీకి యత్నం, గురువారం అర్ధరాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. దీంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. పోలీసుల కథనం మేరకు.. గల్ఫ్‌లో నివసిస్తున్న పాదిరి మునీశ్వరి తల్లి పాదిరి వల్లెమ్మ ఐతేపల్లిలో ఇంటి వద్ద ఒకటే నివసిస్తోంది. వల్లెమ్మ గురువారం కాలూరులో ఉంటున్న తన కుమారుడు ఇంటికి వెళ్లింది. ఆ ఇంట్లో ఎవరూ లేరని గ్రహించిన దుండగులు గురువారం రాత్రి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువా, డ్రాలు, కబోర్డులను పగలగొట్టి వస్తువులను అపహరించారు. మురళి రెడ్డి తన తల్లిని శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంలో తీసుకొని ఐతేపల్లికి వచ్చాడు. ఇంటి తాళాలు పగలకొట్టి ఉండగా ఇంట్లో పరిశీలిస్తే ఇంట్లోని వస్తువులు చిందర వందరగా పడి ఉన్నాయి. ఇంట్లో చోరీ జరిగిందని తెలుసుకొని సమాచారాన్ని చంద్రగిరి పోలీసులకు తెలిపారు. చంద్రగిరి పోలీసులు వెంటనే క్లూస్ టీమ్‌ను రప్పించి ఆ ఇంటిని పరిశీలించారు. వేలిముద్రలను సేకరించారు. దుండగులు ఇంట్లో వెండి దీప స్తంభాలు, రూ.8వేల నగదు, సీసీ కెమెరాల హార్డ్ డిస్క్ లను దొంగలించి తీసుకెళ్లారు. చోరీకి పాల్పడిన దుండగులు ఇంట్లో ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారు. దీంతో బాధితులను ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఐతేపల్లి కూడలి వద్ద ఉన్న ఏటీఎం లో చోరీ ప్రయత్నం విఫలం కావడంతో ఏటీఎం మెషిన్ కు ఉన్న ఎలక్ట్రికల్ వైర్లను కత్తిరించి తీసుకెళ్లారు. ఐతేపల్లి లో వరుస చోరీలతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు దొంగతనాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

దాడి అమానుషం: సురేష్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి ఓటమి భయంతో టిడిపి ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల వరప్రసాదరావు అనుచరులపై దాడికి దిగడం అమానుషమని చంద్రగిరి తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన వారిని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన విజయానంద రెడ్డి దాడులకు తెగబడితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో ధనరాజ్, రవిప్రసాద్, వెంకటేష్, సునీల్, మోహన్ పాల్గొన్నారు.

టిడిపి నాయకుల ప్రచారం

తిరుపతి డెస్క్: టిడిపి నాయకులు కందమూడి శివకుమార్, పేరం రమేష్ నాయుడు, పేరం మధు నాయుడు, రాజారెడ్డి ఆధ్వర్యంలో పెళ్లకూరు మండలంలో జీలపాటూరు, చిల్లకూరు, పెళ్లకూరు లలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. సూళ్లూరు పేట ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం, ఎస్వీసి నాయుడు, వాకాటి నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఓజిలి : మండలంలోని వైసిపికి చెందిన పలువురు కీలక నేతలు ఆ పార్టీని వీడి టిడిపిలో చేరారు. మండలం లోని బట్టకనుపూరు, అత్తివ రం, వజ్జావారిపాలెం గ్రామాలకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి ,కనుమూరు గోపాల్ రెడ్డి , ఫణి కుమార్ రెడ్డి పలువురు కీలక నేతలు వైసీపీని వీడి నాయుడుపేట టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వాకాటి నారాయణరెడ్డి , మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం , మాజీ మంత్రి డాక్టర్ వెంకట పరసా రత్నం సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి విజయ్ కుమార్ నాయుడు , ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, బచ్చల రవీందర్ రెడ్డి, ఎద్దుల ధనంజయ రెడ్డి పాల్గొన్నారు.

పింఛన్లు కోసం వృద్ధుల పడిగాపులు

ప్రజాశక్తి -సదుం : పింఛన్లు పంపిణీ లో భాగంగా 3 వ రోజూ కొంత మంది వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు పడిగాపులు కాశారు. సదుం టౌన్ లోని ఇండియన్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పోస్టల్ బ్యాంక్ తదితర బ్యాంకులలో జమ అయిన ప్రభుత్వ పింఛన్ల కోసం లబ్ధిదారులు శుక్రవారం బ్యాంకుల వద్ద నిరీక్షించారు. కొంత మంది వృద్ధులకు, ప్రత్యేక ప్రతిభావంతులకు, సచివా లయ ఉద్యోగులు ఇళ్ల వద్దకే పింఛన్లు పంపిణీ చేశారు. ఎక్కువగా స్థానిక ఇండియన్ బ్యాంకులో పింఛన్ల కోసం క్యూ లైనులో ఎక్కువ సమయం నిలబడాల్సి వచ్చిందని పలువురు పింఛన్ల దారులు తెలిపారు.

వరదయ్యపాలెం: మండలంలో పింఛనుదారులు మూడవ రోజూ శుక్రవారం బ్యాంకుల వద్ద క్యూ కట్టారు. కొంతమందికి ఆధార్ అనుసంధానం లేనందున నగదు బ్యాంక్ ఖాతాలో జమ కాలేదని అధికారులు తెలపడంతో వృద్ధులు నిరాశకు లోనయ్యారు.

అభినయ్‌కే ఓట్లు వేయండి : టిటిడి చైర్మన్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : తిరుపతిలో అభివృద్ధి పథంలో నడుపుతున్న భూమన అభినయ్ రెడ్డికే ప్రతిపక్ష బిజెపి, టిడిపి, జనసేన నాయకులు కూడా వారి మనస్సాక్షిగా ఓట్లు వేసి గెలిపించాలని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. తిరుపతిలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారం సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు ప్రజలు ఛీదరించుకుని, తోసేసిన ఆరణి శ్రీనివాసులును ఓడిం చాలని, పొరబాటుగా ఆరణి కి ఓట్లు వేసి, గెలిపిస్తే తిరుపతి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకే రాజకీయ అవకాశాలు దెబ్బ తింటాయన్నారు. అభినయ్ తరపున కూటమి నాయకులే ప్రచారం చేసి, తిరుపతి ప్రజలందరికీ చెప్పి గెలిపించాలని కోరారు. కూటమి వాళ్లకి ఒక ఎజెండా లేదని విమర్శిం చారు. చిత్తూ రును దోచుకున్నాడన్న కారణంతో ఆరణి శ్రీనివాసులుకి తమ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి టికెట్ ఇవ్వలేదన్నారు. రోజుకో పార్టీ, పూటకో సీటు మార్చే ఆరణి శ్రీనివాసులుకి చంద్రబాబు జనసేనలో టికెట్ ఇప్పించడం విడ్డూరం అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయరు ముద్ర నారాయణ, పలువురు కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కూటమికే రజకుల మద్దతు: నాగరాజు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రజకులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైసిపికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని, కూటమి పార్టీలకే రజకులు మద్దతు ఇస్తామని రాష్ట్ర రజకజన సేవా సంఘం ఉపాధ్యక్షులు మల్లెల నాగరాజు స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రజకులకు వైసిపి అన్యాయం చేసిందని, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని పోరాడుతున్నా పట్టించుకోలేదన్నారు. రజకుల పట్ల రాష్ట్ర వ్యాప్తంగా చిన్న చూపు చూస్తూ వంచనకు గురి చేశారన్నారు. అందుకే కూటమి పార్టీలకు మద్దతుగా రజకులందరం నిలుస్తున్నామన్నారు. ఈ సమావేశంలో శంకర్, అశోక్, సుధాకర్, కరాటే చంద్ర, యశోద, లింగయ్య, శివయ్య, సుబ్రహ్మణ్యం, శేఖర్, మురళి, రవి, జస్వంత్ పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: అభివృద్ధి, సంక్షేమం నిర్విరామంగా కొనసాగించడానికి, గడప వద్దకే ప్రభుత్వ సేవలను పొందడానికి ఈ ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంని చేద్దామని ఆ పార్టీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ కోరారు. శుక్రవారం నారాయణవనం మండలంలోని తిరు వట్యం, ఎరుకంబట్టు, సముదాయం. కసిమిట్ట, డీకే పాళ్యం, ఇప్ప తాంగెల్, బ్రాహ్మణ తాంగెల్ ఎస్సీ కాలనీలలో ఆ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సొరకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు అన్నాదొరై, సాయిరవి, వెంకటరమణ, కిరణ్, సుబ్రహ్మణ్యం యాదవ్, ప్రకాష్, వెంకటేష్, మనోహర్, షోడా మణి, హేమ చంద్రారెడ్డి, ఆర్ముగం, ఏలుమలై, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్ల చట్టాలపై వ్యతిరేక తీర్మానం చేసిన పార్టీ వైసిపి: ఖాద్రి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రూపొందించిన నల్ల చట్టాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయబోమని తీర్మానం చేసిన ఏకైక పార్టీ వైసిపి అని ఆ పార్టీ మైనారిటీ విభాగం రీజనల్ కోఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సి ఎన్ ఎన్ టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీఎం జగన్మోహన్ రెడ్డి స్పష్టంగా ఈ విషయం చెప్పారని, ఎన్నటికీ బీజేపీతో పొత్తు ఉండదని ప్రకటిం చారన్నారు. రాష్ట్రంలోని మైనారిటీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది, తగిన గుర్తింపు పదవులను అందించింది వైసిపీనే అన్నారు. 13న జరిగే పోలింగ్ రోజున ముస్లింలను ఆదరించిన వైసీపీకి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. దొంగ ఓట్ల సంస్కృతితో నేడు కూటమి పార్టీలతో జతకట్టిన టిడిపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాషా, చాంద్ బాషా, మహమ్మద్, మాలిక్, గఫూర్, ఫరీజ్, ఇనయతుల్లా పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే ప్రజా సంక్షేమం: టిడిపి

ప్రజాశక్తి బాలాయపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సంక్షేమంగా ఉండాలంటే చంద్రబాబుకే సాధ్యమని టిడిపి మండల కన్వీనర్ రాయి మస్తాన్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని కయ్యూరు గ్రామ పంచాయతీ లో ఆయన ఇంటింటికి ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణని, పార్లమెంటు అభ్యర్థి వెలగపూడి వరప్రసాద్ రావుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపికృష్ణ రెడ్డి, సత్యం నాయుడు, శ్రీహరి,సివికె నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు.. కరువు కవలలు: నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

బాలాయపల్లి : చంద్రబాబు... కరువు కవలలని వైసిపి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గం అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి చమత్కారంగా అన్నారు. శు క్రవారం మండలంలోని కోనంగుంట, చిలమ నూరు, సంఘ వరం, కోటంబేడు, బైరవరం, పెరిమిడి పంచాయతీ లలో ఆ పార్టీ మండల కన్వీనర్ వెందోట కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ చంద్రబాబు.కరువు కవలలని చమత్కారం గా వెల్లడించారు. బాబు వస్తే రాష్ట్ర ప్రజలు కరువు కాటకాలతో అల్లాడతారని గుర్తు చేశారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏమి అభివృద్ధి చేశాడని ప్రశ్నించారు.తనను గెలిపిస్తే వెంకటగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఐదు బ్రాంచ్ కాలువ వద్ద నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతి ద్వారా కోటంబేడు,చిమనూరు, సంగవరం, మల్లిమాల గ్రామాలకు సాగునీరు అందించే దుకు ప్రత్యేకమైన చర్యలు చేపడతా మని చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గంలో 76 వేల ఇళ్లను సందర్శించా ఎవరికి ఏమి అవసరమో ప్రతీదీ గుర్తించా అధికారంలోకి వచ్చిన మరుక్షణమే భూమి లేని వారికి భూ హక్కు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వెందోటి. మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి రాయి దేవిక చౌదరి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి తులసి రెడ్డి, గోపాల్ యాదవ్, రామ్మూర్తి యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
శనివారం 4
మే 2024



సార్వత్రిక రణభేరి

5, 6వ తేదీలలో పోస్టల్ బ్యాలెట్: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి, అత్యవసర శాఖలో పనిచేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల శాఖలు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు వారి ఓటు హక్కుని ఈ నెల 5, 6వ తేదీలలో వినియోగించుకోవచ్చునని కలెక్టర్ ఎస్.షన్మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించి విధుల్లో పాల్గొనే సిబ్బంది ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సంబంధించి ప్రతి నియోజకవర్గ పరిధిలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రాలలో ఉ.9.30 నుండి సా.6 గం.ల వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చునని తెలిపారు. జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగస్తులు జిల్లా కలెక్టరేట్‌లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకొనేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

ఫెసిలిటేషన్ సెంటర్లు ఇవే..

పుంగనూరు: నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం జెడ్పి బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పుంగనూరు

నగరి: నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం జడ్పీ ఉన్నత(బాలికలు) పాఠశాల, పుత్తూరు

జీడి నెల్లూరు: నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం ఎం పి పి పాఠశాల, జీ డి నెల్లూరు

చిత్తూరు: నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం పి వి కే ఎన్ ప్రభుత్వ కళాశాల గిరిం పేట, చిత్తూరు

పూతలపట్టు: నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం జడ్పీ ఉన్నత పాఠశాల, పూతలపట్టు

పలమనేరు: నియోజక వర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలమనేరు

కుప్పం: నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం

పోస్టల్ బ్యాలెట్ విధిగా గుర్తింపు కార్డు ఎపిక్ ఐడి(ఓటరు కార్డు) ఆదార్ కార్డ్, ప్రభుత్వం చే జారీ చేయబడ్డ ఇతర గుర్తింపు కార్డులు. ఎన్నికల విధులకు కేటాయిస్తూ ఇచిన ఉత్తర్వుల కాపీలను తీసుకు వెళ్ళాల్సి ఉంటుందని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి: ఆర్‌డీవో

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోలేని ఓటర్లు వారి ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఈ నెల 5, 6 తేదీల్లో నిర్దేశిత పోలింగ్ కేంద్రాల్లో వినియోగించుకోవాలని ఎన్నికలు అధికారి, ఆర్డీఓ వెంకటరెడ్డి తెలిపారు. అయితే పుత్తూరు బాలికొన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

కలెక్టర్ దృష్టికి మహిళా పోలింగ్ సిబ్బంది సమస్యలు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: పోలింగ్ విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయుల సమస్యలను జిల్లా యుటిఎఫ్ నాయకత్వం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దృష్టికి తీసుకుపోయిన్నట్లు యుటిఎఫ్ జిల్లా నాయకత్వం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుదూర ప్రాంతాల్లో పోలింగ్ విధులు వేసిన అనారోగ్య సమస్యలతో ఉన్నవారిని దగ్గర పోలింగ్ కేంద్రాల్లో వేయాలని, ప్రయాణ సౌకర్యం, భోజన వసతి, రాత్రి బస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, పోలింగ్ విధులు నిర్వహిస్తున్న మహిళలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని కోరిన్నట్లు యుటిఎఫ్ నాయకులు మణిగండన్ , జీవి రమణ, ఎస్‌పి భాషా, రెడ్డప్పనాయుడు, దక్షణామూర్తి పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన టిక్కీ రాయల్ శుక్రవారం గుడిపాల మండలంలో పానాటూరు, పల్లూరు, చింతగుంట, బొమ్మసముద్రం, మరకాల కుప్పం, కుప్పిగానిపల్లి, రామాపురం మీదుగా చిత్తూరు రూరల్ లోని నారగల్లులో ప్రజలు అపూర్వ స్వాగతం పలికే నారగల్లు విశ్వ ఆధ్వర్యంలో 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీకి మూడు పంచాయతీలు కూడా మద్దతు తెలిపారు. ఎన్ఆర్ పేట, ఆనగల్లులో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్, ఉదయ్ కుమార్, మధు కుమార్, సుమంత్, ఇజాక్ బాబు, సురేష్, లోకేష్, ఇక్బాల్ భాష, షణ్ముగం, ప్రవీణ్, విజయ గౌరి, ధనలక్ష్మి, సుబ్బయ్య, చక్రం చందన పాల్గొన్నారు.

గిరిలో హ్యాట్రిక్ అందని ద్రాక్షే..


అల్లం కృష్ణయ్య


నేదురు మల్లి రాజ్యలక్ష్మి


కురుగొండ్ల రామకృష్ణ


వెంకటగిరి వ్యూ

- వెంకటగిరిలో రెండు సార్లే వరుస విజయాలు
- మూడోసారి పట్టం కట్టని నియోజకవర్గ ప్రజలు

ప్రజాశక్తి-డక్కిలి: వెంకటగిరి ఉద్యమాలకు పెట్టింది పేరు. జమిందారీ వ్యతిరేక పోరాటం పురుడు పోసుకుంది వెంకటగిరిలోనే. రాజకీయంగా చైతన్యవంతమైన ప్రాంతం. వెంకటగిరి అంటే గుర్తుకు వచ్చేది వెంకటగిరి సంస్థానం, రాజా కుటుంబీకులు, చేనేత పరిశ్రమ. ఇక నియోజకవర్గంలోని రాపూరు మండలంలోని చెల్లటూరు వద్ద 1983లో నిర్మించిన కండలేరు జలాశయాన్ని 11కి.మీ. పొడవైన మట్టికట్టతో నిర్మించారు. ఇది ఆసియాలోనే మట్టితో నిర్మించిన అతిపెద్ద డ్యామ్. ఇక వెంకటగిరి చేనేత పరిశ్రమకు ప్రసిద్ధి. జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ కలిగిన వెంకటగిరి చేనేత ఉత్పత్తులు ప్రపంచవ్యాప్త గుర్తింపు సాధించాయి. నియోజకవర్గంలోని సైదాపురం మండలంలో మైకామైన్, క్వార్జ్ పరిశ్రమలు. విరాజిల్లుతున్నాయి. అరుదైన మైకా ఖనిజ సంపద వెంకటగిరిలో లభ్యమవతుండడంతో ప్రత్యేకతను చాటుకుంది. రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నియోజకవర్గంలోని రాపూరు మండలంలోనే ఉంది. గతంలో వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, సైదాపురం, ఓజిలి మండలాల్లో కొంతభాగం వరకూ నియోజకవర్గం ఉండేది. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో రాపూరు నియోజకవర్గం అంతర్ధానం కావడంతో వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల్లో సరికొత్తగా వెంకటగిరి నియోజకవర్గం అవతరించింది.

టీడీపీ ఆవిర్భావానికి ముందు కాంగ్రెస్‌పార్టీకి పెట్టని కోటగా ఉన్న వెంకటగిరి నియోజకవర్గం 1983నుంచి తొమ్మిది పర్యాయాలు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు దఫాలు టీడీపీ, మూడుసార్లు కాంగ్రెస్‌పార్టీకి నియోజకర్గ ఓటర్లు పట్టం కట్టారు. 1956లో కాంగ్రెస్ అభ్యర్థిగా పి.వెంకటస్వామిరెడ్డి, 1957, 1962లో అల్లం కృష్ణయ్య కాంగ్రెస్ అభ్యర్థులుగా విజయం సాధించారు. 1967లో కాంగ్రెస్ అభ్యర్థిగా హ్యాట్రిక్ విజయానికి ప్రయత్నించిన అల్లం కృష్ణయ్య ఇండిపెండెంట్ అభ్యర్థి ఓరేపల్లి వెంకటసుబ్బయ్య చేతిలో ఓటమిపాలయ్యారు. 1978లో వెంకటగిరి నియోజకవర్గం జనరల్ కావడంతో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. 1983లో టీడీపీ ఆవిర్భావంతో ఆ పార్టీ అభ్యర్థిగా నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. 1985లో రాజా కుటుంబీకుడు డాక్టర్ వి.బి సాయికృష్ణయ్య యాచేంద్ర విజయం సాధించారు. 1989 ఎన్నికల్లో నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్దిగా తెలుగుదేశం అభ్యర్థి ఎం.చంద్రశేఖర్ రెడ్డిపై విజయం సాధించి 90వ దశకంలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1994లో జనార్ధన్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి, రాజా కుటుంబీకుడు వీవీవీ ఆర్‌కే యాచేంద్ర విజయం సాధించారు. 1999, 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా నేదురుమల్లి రాజ్యలక్ష్మి వరుస విజయాలు సాధించారు. 2009లో హ్యాట్రిక్ విజయం సాధించలేక టీడీపీ అభ్యర్థి కె.రామకృష్ణ చేతిలో ఓటమి పాలయ్యారు. 2014లో టీడీపీ అభ్యర్థి కె.రామకృష్ణ వైసీపీ అభ్యర్థి కొమ్మి లక్ష్మయ్యనాయుడుపై గెలుపొందారు. దీంతో ఆయన 2019లో హ్యాట్రిక్ ఆశలు పెట్టుకుని వైసీపీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిపై పోటీ చేసి ఓటమిని చవి చూసి హ్యాట్రిక్ విజయాన్ని అందుకోలేకపోయారు. అల్లం కృష్ణయ్య, నేదురుమల్లి రాజ్యలక్ష్మి, కురుగొండ్ల రామకృష్ణలు హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేయాలని ఉవ్విళ్లూరినా అందని ద్రాక్ష గానే మిగిలిపోయింది.

నియంత పాలన వద్దు: ఎమ్మెల్యే


వైసిపిలో చేరుతున్న చక్రాల ఉష

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మహిళలను గౌరవించలేని ఓ నియంత పాలన శ్రీకాళహస్తి ప్రజలకు అక్కర్లేదని బొజ్జల సుధీర్ రెడ్డిని ఉద్దేశించి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. టిడిపి మహిళా విభాగం తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలుగా పని చేసిన చక్రాల ఉషా ఆ పదవికి, ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి శుక్రవారం వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆమెకు వైసీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వా నించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చక్రాల ఉషా ఓ నిబద్దత కల్గిన మహిళా నేత అన్నారు. టిడిపిని కష్టకాలంలో వెన్నంటి నడిపారని అభిందించారు. అలాంటి మహిళా నేతను బొజ్జల సుధీర్ రెడ్డి, ఆయన కుటుంబం తీవ్రంగా అవమానించి బయటకు వెళ్లేలా చేశారని ఆరోపించారు. కార్యకర్త ఎదుగుదలను ఓర్వలేని ఓ నియంత సుధీర్ రెడ్డి అని విమర్శించారు. ఏడాదికో సారి వచ్చి నియంతలా వ్యవహ రించి వెళ్లే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి ప్రజలకు అవసరం లేదన్నారు. ఉషాకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. పార్టీకి గెలుపునకు కృషి చేయాలని కోరారు. తాను ఎక్కడున్నా నిబద్ధతతో పని చేస్తానని, రానున్న ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పాటుపడతానని స్పష్టం చేశారు. అంతకు ముందు చక్రాల ఉషా పట్టణ వీధుల్లో భారీ ర్యాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజూరు శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, ఉన్నం వాసుదేవ నాయుడు పాల్గొన్నారు.

వైసీపీతోనే సంక్షేమ ఫలాలు: మాజీ ఎమ్మెల్యే



ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: వైసీపీ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. శుక్రవారం బంగారుపాళ్యం మండలంలోని పలు గ్రామాల్లో మాజీ జెడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజాతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మారో సారి వైసీపీని ఆదరించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించేందుకు ఫ్యాను గుర్తుపై ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమశేఖర్, వడ్డె వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలేశ్వర, కో ఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, సర్పంచులు సుబ్రహ్మణ్యం, బాలాజీ ఉపసర్పంచ్ కుట్టి కామరాజు, నాయకులు అశోక్, సర్దార్, కిషోర్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు అధికార పార్టీ నాయకుల మత్తు వీడలేదు: కిరణ్ రాయల్



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలో ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు ఇంకా అధికార పార్టీ నాయకుల మత్తు వీడలేదని జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కిరణ్ రాయల్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే చీఫ్ సెక్రటరీ, డీజీపీ లను ఎన్నికల అధికారులు తప్పించాలని కోరారు. అలానే తిరుపతిలో పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంలో గతంలో తన శైలిని ప్రదర్శించిన డిటి అశోక్ రెడ్డిని విధుల నుంచి తప్పించాలన్నారు. తిరుపతిలో ఉన్న 16 వేల పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై ఆయన ప్రత్యేక శ్రద్ధ ఉంచి, అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని తమకు సమాచారం అందిందన్నారు. పోలింగ్ రోజున తమను ఎలాగైనా బయట ఉండకూడదని బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇదే విషయాలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకుపోతున్నామని, పోలింగ్ దగ్గర పడుతున్న సమయంలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, లేకపోతే ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు అత్తికృష్ణ, కూరగాయల లక్ష్మీపతి, రాజారెడ్డి, సుభాషిని, హేమంత్, మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

కూటమి పార్టీలది మోసమైన అజెండా: శ్రీదేవి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కూటమి పార్టీలది మోసపూరితమైన అజెండా అని తిరుపతి నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏ పార్టీలు ప్రజలకు చేసిన వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేరని ఓటమి పార్టీలలోని వారే అంటున్నారన్నారు. 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వచ్చింది చంద్రబాబు హాయంలోనేనని, ఈ యాక్ట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయబోమని ఇప్పటికే వైసీపీ ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చినట్లుగా, ప్రజల ఆస్తులకు రక్షణ కరువైనట్లుగా కూటమి పార్టీల నాయకులు విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించాలని చూడడం బాధాకరమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తిరుపతిని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న అభినయ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ భాషా, గల్లా కవిత, ఉషాదేవి, శైలు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించండి: ప్రతిభాగాంధీ



ప్రజాశక్తి-కార్వేటినగరం: మేనిపిస్టోలో ప్రకటించిన ప్రతి ఒక్క హామీని తూచా తప్పకుండా అమలు చేసే నైజం సీఎం వైఎస్ జగన్‌ది అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె ప్రతిభా గాంధీ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రమరాజుపల్లి పంచాయతీతో ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ చిన్నబ్బరెడ్డి, ఎంపీటీసీ రాధికారెడ్డితో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అమలు చేసిన ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, ఎంపీ రెడ్డెప్పను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రాజు, ధనంజయవర్మ, ధనంజయరెడ్డి, చెంచయ్య, సుబ్రమణ్యం, ధనంజయులు, ప్రభాకర్రెడ్డి, లడ్డు, సుబ్రహ్మణ్యం రెడ్డి, రవి, బాబు పలువురు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే కార్మికుల సంక్షేమం

- చక్కెర కర్మాగార ఉద్యోగుల పెండింగ్ జీతభత్యాలను చెల్లిస్తాం..
- గురజాల జగన్మోహన్


షుగర్‌ప్యాక్టరీ కార్మికుల సమావేశంలో గురజల జగన్మోహన్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపడమే టీడీపీ లక్ష్యమని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం బీవీ రెడ్డి కాలనీలోని ఆయన నివాసంలో చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ గత 22ఏళ్లుగా తమకు రావాల్సిన వేతన బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా తమతో సమావేశం నిర్వహించి అధికారంలోకి రాగానే బకాయిలన్నీ చెల్లిస్తానని హామీ ఇచ్చి విస్మరించారని దుయ్యబట్టారు. చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీలో కన్సాలిడేట్ ఉద్యోగులు 320మంది ఉన్నారని, వీరికి రావాల్సిన జీతభత్యాలు ఇవ్వలేదని అవేదన వ్యక్తం చేశారు. 14వేల మంది షేర్ హోల్డర్స్ షుగర్ ఫ్యాక్టరీలో పెట్టుబడి పెట్టి ఉన్నారని చెప్పారు. చందాలు వేసుకుని ఉద్యోగులు కళ్యాణ మండపం నిర్మించామని అందులో వచ్చే ఆదాయాన్ని సైతం తమకు ఇవ్వకుండా, ఇటీవల రైల్వే లైన్‌కి స్థలం పోయిందని, అందుకు ప్రతిగా ఇచ్చిన రూ3.50కోట్లు కూడా తమ సంఘానికి అందకుండా నేరుగా ఇతరుల ఖాతాలో వేసుకోవడం జరిగిందని ఆరోపించారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన రూ.32కోట్లు పర్మినెంట్ ఉద్యోగులకు మాత్రమే వేతనాలు చెల్లించారని, తమకు చెల్లించలేదని కుటుంబ పోషణ భారమైందని కోటగడవడం ఇబ్బందికరంగా ఉందని ఆవేదన చెందారు. తామంతా టీడీపీకి మద్దతిస్తామని అధికారంలోకి రాగానే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సంఘంలోని కార్యదర్శి శ్రీనివాసులు, రమేష్, చోటు భాయ్, మురుగేష్, గురునాథరెడ్డి, ధనంజయలు నాయుడు, నరేంద్ర, వెంకటేష్ శంకర్ నాయుడు, గోవింద నాయుడు, దయాలన్, చంద్రశేఖర నాయుడు, తంగవేలు, మునిరత్నం నాయుడు, పుష్ప రాజ్, కుమార్‌లు టీడీపీ మద్దతిస్తున్నట్లు ప్రకటించి గురజాల సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని అని రైతుల కష్టనష్టాలు తనకు బాగా తెలుసునని రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానని చెప్పారు. చక్కెర ఫ్యాక్టరీ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులు కార్మికులు అందరిపైనా ఉందని, ఆ ప్రాంతంలో ఐటి కార్నర్ ప్రాజెక్టులను తీసుకురావడంతో పాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రైతు సంఘం నాయకులు నాగేశ్వర రాజు, కొత్తూరు బాబులు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి అన్ని రకాలుగా సహాయపడే విధంగా చర్యలు తీసుకోవాలని గురజాల జగన్ మోహన్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ ఎన్‌పీ రామకష్ణ, టీడీపీ నేత బాలాజీ నాయుడు, చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సెందిల్ నాదన్ తదితరులు పాల్గొన్నారు.

దగ్గుమళ్ళ ప్రసాదరావు గెలిపే లక్ష్యంగా పనిచేద్దాం

- దళితుల సత్తా చాటుదాం..
- టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీటర్ పిలుపు



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి దుగ్గుమల్ల ప్రసాద్ రావును గెలిపించుకోవడమే లక్ష్యంగా తాను పనిచేస్తానని టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీటర్ అన్నారు. చిత్తూరు ఎంపీ టికెట్ ఆశించి రాకపోవడంతో ఆయన మనస్థాపాని గుర్రై పార్టీకి కొన్ని రోజులపాటుగా పీటర్ దూరంగా ఉన్నారు. పార్టీ అధిష్టానం, జిల్లా నాయకులు తన అనుచరవర్గం నిర్ణయం మేరకు శుక్రవారం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావును కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు మంచి వ్యక్తి దళితుల అభివృద్ధికి కృషి చేస్తారనే విషయం తెలుసుకోవడం జరిగిందన్నారు. ఆయనను కలిసి అభినందించడం జరిగిందన్నారు. ప్రసాద్ రావును గెలిపించడానికి జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహించి ఎస్సీలందరినీ ఒక తాటిపై తీసుకువచ్చి గెలిపించుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో దళితుల సత్తా చాటుతామన్నారు. ప్రతి ఒక్కరూ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఓటు వేసి పీటర్ గెలిపించాలని అభ్యర్థించారు.

'మర్చిపోవద్దండి.. మే 13'

- పోలింగ్ తేదీ గుర్తు చేస్తూ బ్యాడ్జిల పంపిణీ
- నగరపాలక ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాలు



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ గుర్తు చేస్తూ నగరపాలక సంస్థ స్వీప్ బృందం నగరంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఆర్వో, జేసీ పి.శ్రీనివాసులు వారి ఆదేశాలతో స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఏఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక స్వీప్ బృందం వినూత్న రీతిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం చిత్తూరు ఫారెస్ట్ వాకింగ్ ట్రాక్ వద్ద, మెసానిక్ మైదానం వద్ద.. "మర్చిపోవద్దండి.. పోలింగ్ తేదీ మే 13" ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయండి" అంటూ పోలింగ్ తేదీ ముద్రించిన బ్యాడ్జిలను వాకర్స్, క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఉదయం నడక కోసం వచ్చిన వారికి పోలింగ్ తేదీ ముద్రించిన బ్యాడ్జిలను పంపిణీ చేశారు. తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మెకానిక్ మైదానంలో వేసవి శిక్షణ శిబిరాల్లో ఉన్న క్రీడాకారులకు ఓటు హక్కు ప్రాధాన్యత, ఎథికల్ ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యుల చేత ఓటు వేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్, స్వీప్ అసిస్టెంట్ నోడల్ అధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, స్వీప్ నోడల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌సీవీ నాయుడు జన్మదిన వేడుకలు





ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎసీవీ నాయుడు 69వ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వందలాది మంది అభిమానుల మధ్య ఆయన కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. వారంతా ఎస్‌సీవీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌సీవీ నాయుడు ఇలాంటి జన్మదినం వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులు హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆశయాలు నెరవేరాలని, రాబోయే రోజుల్లో ప్రజలకు సేవ చేసేలా ఉన్నతమైన స్థానం రాజకీయంలో లభించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

రచయిత్రి ఉషారాణికి ఆహ్వానం



ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: హైదరాబాదు శ్రీ శ్రీ కళా వేదిక, కన్నడ సాహిత్య మందిర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల ఐదవ తేదీ నిర్వహించే ద్విభాషా సాహిత్యంలో పాల్గొనాలని స్థానిక భాకరాపేటకు చెందిన ధనాశి ఉషారాణికి ఆహ్వానం అందింది. శ్రీ శ్రీ కళావేదిక జాతీయ స్థాయిలో కవి సమ్మేళనాలు నిర్వహిస్తూ అనేక జాతీయ స్థాయి అవార్డులు పొందిన ధనాశి ఉషారాణికి కన్నడ తెలుగు కవితా గోష్ఠిలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు శ్రీశ్రీ వేదికలోని కొల్లి రమావతి, పార్థసారథి, ఈశ్వరి, భూషణం, హరిసర్వోత్తమ నాయుడు, జయపాల్, తోటి ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

యాతాటి రమేష్ బాబు ప్రచారం

ప్రజాశక్తి -.బుచ్చినాయుడు కండ్రిగ: సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగలో బుచ్చినాయుడు కండ్రిగ ఎంపీటీసీ మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థి ఏతాటి రమేష్ బాబు, ఆయన సతీమణి కలిసి శుక్రవారం కరపత్రాలు పంచుతూ తమను గెలిపించాలని అభ్యర్థించారు. పుత్తడి పిల్లేటి వారి కండ్రిగ, ఆలత్తూరు పార్లపల్లి ఆలత్తూరు, పచ్చులమ్మ కాలనీ గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఇళ్లు కోల్పోయిన గిరిజనులను ఆదుకోవాలి


ఇళ్లను పరిశీలిస్తున్న గిరిజన సంక్షేమ సంఘం నాయకులు

ప్రజాశక్తి -వెంకటగిరి: వెంకటగిరి మండలంలో శుక్రవారం వీచిన ఈదురు గాలులు కారణంగా ఇళ్లు పడిపోయిన సోమసానిగుంట పంచాయతీ వెంకటేశ్వర పురం గిరిజన కాలనీ కి చెందిన వెంకటమ్మ , చెంచమ్మ లను ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు టి మల్లికార్జున్ కోరారు. శుక్రవారం ఆయన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈదురుగాలులకు రేకులు ఇల్లు కూలిపోయి ఇంట్లో ఉన్న సామగ్రి దెబ్బతిని పూర్తిగా నిరాశ్రయు లయ్యారని తెలిపారు. వీరి దీనస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ సభ్యుడు మోపూరు అడివయ్య పాల్గొన్నారు.

పోలింగ్‌కు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: పోలింగ్‌కు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ చిరంజీవి హెచ్చ రించారు. చంద్రగిరి నియోజకవర్గం రామ చంద్రాపురం మండలం లోని సమస్యాత్మక గ్రామాలలో స్థానిక ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో శుక్రవారం కవాతు నిర్వహించారు. ఎన్నికల అధికారి గుర్తించిన సమస్యాత్మక గ్రామాలు శాఖమూరి కండ్రిగ, కన్నికాపురం, బలిజపల్లి గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించారు. మే 13వ తేదీ నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ రోజున పోలింగ్ ప్రక్రియకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చ రించారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియో గించు కోవచ్చునని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. మండలంలో సార్వత్రిక ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు సహకరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణయ్య, యోబు, పరమేశ్వర్ రెడ్డి ధనుంజయులు, త్యాగరాజులు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

న్యాయవాదుల ధర్నా


నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

పజాశక్తి -పుత్తూరు టౌన్ : తిరుపతికి చెందిన న్యాయవాది పి శివ సుధాకర్ పై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని పుత్తూరు కోర్టు ఆవరణలో న్యాయవాదులు విధులు బహిష్కరించి పుత్తూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె పురుషోత్తం, కార్యదర్శి మురళి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'న్యాయవాదులపై ఇలాంటి దాడులకు పాల్పడుతుంటే భద్రత ఎక్కడ వుంది..?' అని ప్రశ్నించారు. న్యాయవాదులపై ఇలాంటి దాడులు జగరకుండా ప్రభుత్వం స్పందించి దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించా లని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉప కార్యదర్శి ఎల్ భాస్కర్ రావు, ఎం సంజీవి, విజయ్ కుమార్, శివ ప్రసాద్, వివిఎం కుమార్, కుమార వేల్, జయ శేఖర్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: పాకాల మండ లంలో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేశామని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని చంద్రగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. మండలంలోని నేంద్రగుంట నుండి పాకాల–చిత్తూరు రోడ్డు కూడలి వరకు వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున యువతతో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాయకులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుక్రవారం గజమాలతో దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి దాదాపు రెండు లక్షల రూపాయల వరకు లబ్ధి చేకూరింద న్నారు. తనకిష్టమైన మండ లం పాకాల అని, నా రాజకీ య అరంగ్రేటం పాకాల మండ లం నుంచే ప్రారంభించా నన్నారు. పాకాల మండ లం లో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేశామని, తమ కుటుంబం కరోనా సమయంలో అన్ని రకాల ప్రజలను ఆదుకుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో తమను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకు లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

FORMAT C-1

(For candidate to publish in Newspapers,TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate: **I.RIYAZ BASHA, Son of C.S. IMAM ALI LALU GARDEN, CHITTOOR**

Name of Political Party: **INDEPENDENT**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTION - 2024 (ASSEMBELY, ANDHRA PRADESH)**

*Name of Constituency: **172 - CHITTOOR CONSTITUENCY**

I, **RIYAZ BASHA,** (Name of candidate) a condidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	IV Addl. JMFC Court Chittoor and the same is transferred to judicial magistrate of 1st class - cum special court for trail of cases relating read sanders smugging Tirupati (Not yet renumbered)	Cr.NO. 244/2013 of Chittoor I Town P.S. C.C.No.163 of 2016	Not applicable	U/s 379 IPC Sec.20 and 29(c) (b) of A.P. Forest Act 1967 and Section 3&4 of read sander wood and read sander transit rules 1970
2.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered)	Cr.NO. 121/2014 of Chittoor I Town P.S.	Not applicable	U/s 379, 109 IPC, Sec32, 29 of A.P. Forest Sec.29 wild life protection Act etc.,
3.	Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered)	Cr.NO. 137/2014 of G.D. Nellore P.S RSS.SC 497/2022	Not applicable	U/s 307,353,379,411IPC Sec.32,29 of A.P. Forest Act and Read sanders wood transit rules 1969, section 29 of wild life protection act 1972, Sec.55(2), 58 of Biological diversity act 2002
4.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered)	Cr.NO. 24/2015 of G.D. Nellore P.S	Not applicable	U/s 447,379,307,353,120 (b),& 109 IPC, R/W 34 IPC, Sec.9 &32 of Sandalr wood and red sander transit rules, Sec.58 of Biodiversity Act, Sec.24 (b) & 25 (1) of I.A Act 1989
5.	IV Addl. JMFC Court Chittoor and the same is transferred to judicial magistrate of 1st class - cum special court for trail of cases relating read sanders smugging Tirupati (Not yet renumbered)	Cr.NO. 31/2014 of Kanipakam P.S PRC.No.56/ 2015	Not applicable	U/S 353,307,109,379 IPC R/W 34 IPC and Sec.20 (I) & III, IV, X of A.P. sandal wood and red sandal wood transit rules 1989 Sec.30 of Indian Arms Act.1959.
6.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered)	Cr.NO. 170/2014 of Nagari UPS	Not applicable	U/S 307,353,379,411 IPC, Sec.32 & 29 of A.P. Forest Act 1967, Rule 3 of A.P. Sandal Wood and red sander wood transits rule, 1969, Sec.29 of Wild Life Act 1972 Sec.55(2) and 58 of Biodiversity Act.2002 [illegible]

దళిత యువకుడిపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

- ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యుల డిమాండ్



ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని కాగితి పంచాయతీ అన్నపల్లి ఎస్‌సి కాలనీకి చెందిన యువకుడు శివపై అదే గ్రామానికి చెందిన సతీష్ రెడ్డి, గంగిరెడ్డి కులం పేరుతో దూషించి, దాడి చేసి తీవ్రంగా గాయపరచడం దుర్మార్గమని ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యు లు పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యులైన బ్యాంకు రెడ్డెప్ప, శెట్టిపేట శంకర, యోగా నంద, పొదలపల్లి రమణ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ దళిత యువకుడిని దూషించి, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి చట్టం ద్వారా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమాజం ఎంతో అభివృద్ధి జరుగు తున్నా దళితులపై దాడులు, దౌర్జన్యాలు కొనసాగడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు.

సత్యవేడు టిడిపి అభ్యర్థికి నిరసన సెగ

పజాశక్తి - సత్యవేడు: సత్యవేడు మండలంలో టిడిపి కూటమి అభ్యర్థి కోనేటి ఆదిమూలంకు ప్రచారంలో నిరసన సెగ ఎదురైంది. ప్రచారంలో భాగంగా పాల గుంట గ్రామానికి చేరుకున్న ఆయనకు ఆ గ్రామ దళితులు 'దళిత ద్రోహి ఆదిమూలం గో బ్యాక్..!' అంటూ నినాదాలతో నిరసన తెలిపారు. గ్రామస్తుల కథనం మేరకు ఆదిమూలం అధికారంలో ఉన్నప్పుడు పాలగుంట గ్రామీణ పేదలకు ప్రభుత్వం ఇంటి స్థలాలను కేటాయించగా, అర్హులకు ఇంటి స్థలాలను కేటాయించ కుండా, స్థానిక నాయకుడు సురేష్ బాబు చెప్పిన వారికి మాత్రమే ఇంటి స్థలాలను కేటాయించడం అన్యాయమని ప్రతిఘటించారు. ఓటు వేసి గెలిపించిన ప్రజలను మరచి తనకు



ఆదిమూలంను నిలదీస్తున్న పాలగుంట గ్రామస్తులు

కొమ్ముకాసిన వ్యక్తి చెప్పిన విధంగా పనులు చేయడం ఎంతవరకు సమంజసమని వారు నిలదీశారు. తమ గ్రామంలో ప్రభుత్వ పథకాలను స్థానికులకు అందకుండా అడ్డుకున్న వారు ఎలా ప్రచారం నిర్వహిస్తారని టిడిపి నాయకులను, కోనేటి ఆదిమూలంను అడ్డుకొని గ్రామ ప్రజలు, యువత తమ వ్యతిరేకతను తెలిపారు.

ఓటు ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి- వెంకటగిరి: యువ ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ తమ ఓటును హక్కుగా కాకుండా బాధ్యతగా గుర్తించాలని వెంకటగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో పట్టణంలోని 12వ వార్డుకు చెందిన పలువురు యువ ఓటర్లు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు కొత్తగా పొందిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఓటు హక్కు వినియోగంలో స్థానిక అభ్యర్థుల తీరు, తమ ప్రాంత అభివృద్ధికి పాటుపడే వ్యక్తులను గుర్తించి ఓటు వేసి గెలిపించుకోవాలని సూచించారు. యువతకు తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని తనను గెలిపిస్తే తన తల్లిదండ్రులు నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి , రాజ్యలక్ష్మిల స్ఫూర్తితో వెంకటగిరి నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరిన యువకులు

వైసిపిలో చేరికలు

టిడిపి నుంచి బాలాయపల్లి మండ లం యాచవరం, కాటంబేడు గ్రామాల నుంచి సుమారు 50 కుటుంబాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు వెంకటగిరి వైసీపీ అభ్యర్థి మేదరమల్లి రామ్ కుమార్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పది రోజులు తన కోసం కష్టపడితే ఐదేళ్ల పాటు సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెందోటి మధుసూదన్ రెడ్డి, రాయి రమేష్ నాయుడు, 12వ వార్డు కౌన్సిలర్ సోమ గోపాలకృష్ణయ్య పాల్గొన్నారు

టిడిపిలో మాజీ సర్పంచుల చేరిక

ప్రజాశక్తి- రామచంద్రాపురం: మండలం లోని కొత్త వేప కుప్పం గ్రామ పంచాయ తీకి చెందిన వైసిపి మాజీ సర్పంచులు కుమ్మర శంకరయ్య, చీనేపల్లి రామభద్రలు తమ అనుచరులతో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో శుక్రవారం చేరారు. కొత్తవేపకుప్పం పంచాయతీ లోని కూనేపల్లి ఆది ఆంధ్రవాడకు చెందిన మాజీ సర్పంచ్ రామభద్ర, నీల వర్ణం, గంగముని, ఢిల్లీ, విమల, శ్యామల, తదితరులుటిడిపిలో



టిడిపిలో చేరిన వైసిపి మాజీ సర్పంచ్‌లు

చేరారు. ఈ కార్యక్రమంలో ఆరి లీలా మోహన్ నాయుడు, టి చిరంజీవి రెడ్డి, టి వెంకటేష్ రెడ్డి కే సోమశేఖర్ శెట్టి, మండల ఎస్‌సి సెల్ నాయకుడు సి రవికుమార్ పాల్గొన్నారు.

				Sec.27 of the Arms Act 2002 R/W 34 IPC
7.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered)	Cr.NO. 93/2014 of Panjani P.S	Not applicable	U/S 307, 353,479,411 IPC & Sec.32 and 29 of A.P. Forest Act. 1967
8.	Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered)	Cr.NO. 135/2014 of Puthalapattu P.S RSS.SC No.24/2023	Not applicable	U/S 307, 307,353,109 IPC & Sec.29,32 of A.P. Forest Act. 1967 R/W Rule 3 of Sandal Wood and Red Sanders Wood transit Rules 1969, Sec.29 wild lift (protection) Act.1972, Sec.55(2) of biodiversity Act.2002 and Sec.379 IPC & sec.27 of Arms Act.
9.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered)	Cr.NO. 63/2014 of Rompicherla P.S	Not applicable	U/r 29,32 of A.P. forest Act.1967, rule 3 of A.P. Sandal Wood and red sanders Transit ruls 1969, Sec.29 of wild life (protection) Act.1972 Sec.55(2) of Biological diversity act 2002, sec.30 of Indian Arms act and Sec.353, 307, 379 and 109 IPC
10.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered)	Cr.NO. 65/2014 of Rompicherla P.S	Not applicable	U/s 307,353,379, 411 IPC & Sec.29,32 of A.P. Forest act 1967 R/W rule 3 of sandal wood and red sanders wood transit rules - 1969
11.	Hon'ble JFMC Court Vayalapdu	Cr.No.76/2014 ofVayalapadu P.S	Not applicable	U/s. 307,353,109 IPC & Sec.29, 32 of A.P. Forest Act.1967 R/w Rule 3 of Sandal Wood and Red Sanders Wood Transit Rule 1969, Sec.29 wild lift (protection) Act.1972 Sec.22(2) of Biodiversity act.2002 and Se.379 IPC & Sec.27 of Arms Act.
12.	Judicial Magistrate of 1st Class - cum Speicalcourt for trail ofcases relating red sanders smuggling Tirupati	Cr.No.73/2014 of Bakarapeta P.S RSS.No.1242/ 2023	Not applicable	U/s. 307,353, 379, 411 IPC & Sec.29,32 of A.P. Forest Act 1967 R/W Rule 3 of Sandal Wood andred sanders wood transit rules 1969
13.	Judicial Magistrate of 1st Class - cum Speicalcourt for trail ofcases relating red sanders smuggling Tirupati	Cr.No.113/ 2014 of Sathyavedu P.S RSS.No.55/ 2023	Not applicable	U/s. 307,353, 379, 411 IPC & Sec.29,32 of A.P. Forest Act 1967 R/W Rule 3 of Sandal Wood andred sanders wood transit rules 1969

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court &date(s)of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- RIYAZ BASHA,
172 - CHITTOOR CONSTITUENCY

ఎం.హేమలతకు డాక్టరేట్


ఎం.హేమలత

ప్రజాశక్తి-ఐరాల: పలమనేరు శ్రీ వడ్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకురాలుగా పనిచేస్తున్న ఎం.హేమలతకు శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. "ఫైటోకెమిల్ స్క్రీనింగ్ అండ్ ఆంటీమైక్రోబియల్ ఆక్టివిటీ అఫ్ సర్టెన్ మెడిసినల్ ప్లాంట్స్ అఫ్ అర్ధగిరి హిల్స్ అఫ్ చిత్తూర్ డిస్ట్రిక్ట్ ఏ.పి" అనే అంశంపై శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ యస్.యశోదమ్మ పర్యవేక్షణలో పరిశోధనా పత్రం సమర్పించి నందుకు ఎం.హేమలతకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఎస్వీ యూనివర్సిటీ పరీక్షల విభాగం అధిపతి డి.దామ్లానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

జనారణ్యంలోకి దుప్పి



ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని ఎగువ కమ్మకండ్రిగ పంచాయతీ దిగువ కమ్మకండ్రిగ గ్రామంలోకి శుక్రవారం మండుటెండల్లో దాహం తీర్చుకోవడానికి ఓ దుప్పి అడవిలోంచి జనారణ్యంలోకి వచ్చింది. దీనిని గమనించిన కుక్కలు అడవి దుప్పిని వెంటాడడంతో స్థానికులు కుక్కలను తరిమి, దుప్పిని కాపాడారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కుమారి బాబు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి దుప్పిని అధికారులకు అప్పగించారు.

'పార్టీని నమ్ముకుంటే నట్టేట ముంచారు'



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: పార్టీని నమ్ముకొని కష్టపడి పని చేస్తే నట్టేటా ముంచారని వైసీపీ మాజీ కార్పొరేటర్ మర్తాల్ వాపోయారు. శుక్రవారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజశేఖర్రెడ్డిపై ఉన్న అభిమానంతో వైసీపీ నుంచి పోటీ చేసి 11వ డివిజన్లో దళిత కులానికి చెందిన తాను ఏకైక వైసీపీ కార్పొరేటర్గా చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో గతంలో విజయం సాధించానని నాటి నుంచి పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్నా తనను పట్టించుకోవడంలేదని వాపోయారు.

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నియోజకవర్గంలోని గుడిపాల మండలంలో అధికార వైసిపికి షాక్ తగిలింది. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కుప్పిగానిపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసిపి కార్యకర్తలు అభిమానులు మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో బీవీ రెడ్డి కాలనీలోని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ నివాసంలో టీడీపీ కండువాలు కప్పుకున్నారు. వీరిని గురజాల సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో విశ్రాంత సైనికుడు సిద్దయ్య, కిరణ్సాయి, పూర్ణచంద్ర, ప్రకాష్, బాబీ, అభిరామ్, చంద్రకాంత్, లలిత్, కిషోర్, సూర్య తదితరులు ఉన్నారు.

వైసీపీ ప్రచారం



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని కొమరగుంట పంచాయతీలో మండల నాయకులు, గ్రామస్థులతో కలిసి శుక్రవారం వైసీపీ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. మరో సారి వైఎస్ జగన్మోహన్రెడ్డిని సీఎం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలపాలి: జేసీ



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: గతంలో ఎన్నిసార్లు ఎన్నికల విధులు నిర్వహించినా కొత్తగానే ఉంటుందని జేసీ, చిత్తూరు నియోజకవర్గం ఆర్వో పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఒలు, ఏపిఒలు, సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు ఈ నెల 13 పోలింగ్ రోజున నిర్వహించే విధులకు సంబంధించి నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలను జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నిసార్లు ఎన్నికల విధులు నిర్వహించినను కొత్తగానే ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణలో పిఒలు ఏపీలో పాత్ర చాలాకీలకమైందన్నారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా వివిధ ఫార్మ్స్ పిల్స్ చేయడం, ఈవియంలకు సంబంధించి బియు, సియు, వివి ప్యాట్ల కనెక్షన్ ఇవ్వడంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 13న ఉదయం 4గంటలకల్లా రెడీగా ఉండి 5.30 గంటలకు పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ 50ఓట్లు వేయించాలన్నారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ నిర్వహించాలన్నారు. సాయంత్రం 6గంటలకు పోలింగ్ పూర్తి అయిన అన్ని రిపోర్ట్స్ జాగ్రత్తగా తయ్యారు చేసుకుని రిసెప్షన్ సెంటర్లు అందజేయాలన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎలక్షన్స్ విధులు నిర్వహిస్తున్న పిఒలు, ఏపిఒలు, ఓపిఒలు, పివికెయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 5వ తేదీ (ఆదివారం) ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఆర్ఓ ఆధ్వర్యంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ఓలు డాక్టర్ జె.అరుణ, శ్రీనివాసులు రెడ్డి, సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు, పిఒలు, ఏపిఒలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రవాస ఆంధ్రుల ఎన్నికల ప్రచారం



ప్రజాశక్తి-పూతలపట్టు: రాష్ట్రంలో జరిగే విధ్వంసంకు వైసీపీనే కారణమని టిడిపి ఎన్ఆర్ఐ ప్రతినిధి డాక్టర్ కిషోర్కుమార్ ధ్వజమేత్తారు. శుక్రవారం పూతలపట్టు మండలం కూటమవారిపల్లెలో టిడిపి ఎన్ఆర్ఐ ప్రతినిధులు నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి ఎన్ఆర్ఐ ప్రతినిధులు టీడీపీ ఎన్ఆర్ఐ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ ప్రతినిధి డాక్టర్ కిషోర్కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ప్రవాస ఆంధ్రులు నమ్ముతున్నారని తెలిపారు. అధికారంలోకి రాగానే లక్ష ఉద్యోగాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు కావాల్సిన ట్రైనింగ్ను ఇచ్చి బయట దేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. అదే విధంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఎన్ఆర్ఐ కార్యాలయంను స్థాపిస్తామని వెల్లడించారు. ఈ కార్యాలయం హెల్ప్లైన్ 24/7 అందుబాటులో ఉంటుందని, చదువుకున్న యువత www.nritdp.com/intjobsలో రిజిస్టర్ చేసుకోవచ్చని వివరించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పూతలపట్టు నియోజకవర్గం కూటమి అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల జీవన ప్రమాణం ముప్పు వాటిల్లిందన్నారు. ముఖ్యంగా యువత బ్రతుకు తెరువు కోసం బయట రాష్ట్రాలకు వెళ్ళి పోయారని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా యువత అంతా ఒక్కటై తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఎన్ఆర్ఐ ప్రతినిధి డాక్టర్ కిషోర్కుమార్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్ఆర్ఐయూసీ నెదర్లాండ్ టిడిపి ప్రెసిడెంట్ వివేక్, ఐర్లాండ్ యూరప్ కంట్రీ ఆర్ సీ కోఆర్డినేటర్ డాక్టర్ కిషోర్కుమార్, లాట్వియా టిడిపి ప్రెసిడెంట్ మీరా కుమార్, చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు తనయుడు దగ్గుమళ్ల సుధాకర్, టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'వడదెబ్బ పట్ల జాగ్రత్తగా ఉండాలి'


ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: వడదెబ్బ పట్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని బైరెడ్డిపల్లి పీహెచ్సీ హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి సూచించారు. శుక్రవారం వెలుగు కార్యాలయం వద్ద వీవో సభ్యులకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా బయట ఎక్కువ తిరగకుండా ఉండాలని సూచించారు. తాగునీరు, కొబ్బరినీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్, నిమ్మరసం వంటివి తీసుకోవాలని తెలిపారు. పలు జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏపీఎంసీలు, వెలుగు సిబ్బంది, ఏఎన్ఎం లక్ష్మీ ఆశ మొబిన పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్తో పేదలకు మేలు'

ప్రజాశక్తి-వెదురుకుప్పం: టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్సిక్స్ పథకాలతో పేద వర్గాలకు మేలు జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షులు చెంగల్రాయులు యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణ అధ్యక్షులు జగన్నాథం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే థామస్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రవియాదవ్, నటరాజ్, గురు వర్మ, సందానీ, హరి, నాగరాజు, ధనంజయులు, కృష్ణయ్య, కృష్ణమ రాజు తదితరులు పాల్గొన్నారు.

'టీడీపీతోనే పల్లె సీమల్లో ప్రగతి సాధ్యం'

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తేనే పల్లె సీమల ప్రగతి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కన్వీనర్ ఆనంద్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పట్రా నారాయణ, ఆంజనేయ రెడ్డి, సీతాపతి తెలిపారు. శుక్రవారం వీర్నమల పంచాయతీలో శంఖారావం కార్యక్రమంలో భాగంగా వారి ఇంటింటా సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అవినీతి అరాచకం దౌర్జన్యాలు దోపిడీ తప్ప అభివృద్ధి జరగలేదన్నారు ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలన్నా పల్లె సీమలు అభివృద్ధి కావాలన్నా తిరిగి టిడిపి అధికారంలోకి వస్తేనే సాధ్యమన్నారు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు టిడిపికి పట్టం కట్టడం తధ్యమని కుప్పంలో కూడా ప్రజలు చంద్రబాబును భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని వారు కోరారు. అదేవిధంగా రామకుప్పం లో గృహసారధుల సమీక్ష నిర్వహించారు. చంద్రబాబు చలువతోనే నియోజక వర్గంలో గ్రామగ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు జరిగిందని, దీన్ని ప్రజలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా రామకుప్పంకు చెందిన హరిణి అనే మహిళ పదివేల రూపాయలను టిడిపికి విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో నరసింహులు, రామమూర్తి, సుబ్రీ, విజయ్రెడ్డి, నందరెడ్డి, విశ్వనాథ్, అవినాష్, టివి రవి, రామకృష్ణప్ప, అక్బర్, నియ్యా, అలివేలు మంగమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



పేదల మేలుకోరే పార్టీ కాంగ్రెస్ మాత్రమే

- ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.ఎస్ బాబు



ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: దళితుల అభ్యున్నతి కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పూతలపట్టు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెస్ బాబు అన్నారు. శుక్రవారం బంగారుపాళ్యం మండల కేంద్రంలో పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ బాబు మాట్లాడుతూ అగ్రవర్ణాల వద్ద దళిత వెనుకబడిన వారు ఊడిగం చేసుకుంటూ బతకాలని దళితుల అభివృద్ధికి ఏ పార్టీలు పని చేయవని దళితులు అభివృద్ధి చెందింది కాంగ్రెస్ పార్టీతోనే అన్నారు. ప్రత్యేక పథకాలను ప్రారంభించి వారి పురోగతికి పాటుపడిందని పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తిరిగి గద్దెనెక్కిచ్చేందుకు ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓట్లను హస్తం గుర్తుపై ముద్రించాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ బిసి జిల్లా అధ్యక్షులు లక్ష్మీ ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రవీంద్ర, మహిళలు పాల్గొన్నారు.

టీడీపీలో గంగాపూర్ వాసుల చేరిక



ప్రజాశక్తి-పలమనేరు: మండలంలోని కొలమాసనపల్లి పంచాయతీ గంగాపూర్కి చెందిన పలువురు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పలమనేరు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి అమరనాథ్రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. టీడీపీలో చేరిన వారిలో మహేందర్ రెడ్డి, మధుకుమార్రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, జీవన్ రెడ్డి, దివాకర్ రెడ్డి, ఏకాంబరం రెడ్డి, దేవేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానని మాజీ మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

వైసీపీలో చేరిక



ప్రజాశక్తి-బైరెడ్డి పల్లి: మండలంలో ని కమ్మనపల్లి పంచాయతీ ఎరకద్రేపల్లికి చెందిన రాజేంద్ర స్థానిక సర్పంచ్ రాజప్ప ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. ఆయనకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, ఎంపీపీ రెడ్డెప్పలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎంపీపీ రెడ్డెప్ప మాట్లాడుతూ శనివారం పలమనేరులో జరగనున్న సీఎం జగన్మోహన్రెడ్డి బస్సు యాత్రను విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్దఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. యాత్రకు సంబంధించి జనసమీకరణపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

టీడీపీ ప్రచారం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం పంచాయతీలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ సతీమణి శాంతిరెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. టీడీపీ అధికారంలోకి వస్తే పేద వర్గాలకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా వివరించారు. జీడీ నెల్లూరు ఎమ్మెల్యేగా థామస్ను గెలిపించాలని కోరారు. అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు స్వామిదాస్, నియాజ్ అలీ, జీవరత్నం, నీరజాక్షుల రెడ్డి, సంపత్, రాఘవేంద్ర, శీనాశెట్టి, శాంత కుమార్, ఫిరోజ్ అలీ, మురళి, శంకర్, నరసింహులు నాయుడు, హేమాద్రి నాయుడు, గాయత్రి, కమల్, పాల్గొన్నారు.